జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం 15, మార్చి, 2026 | 11 పేజీలు



# కాలువలు ఇలా..

# పంటకు నీరు అందేదెలా..?



ఎండపల్లి,మార్చి14,ప్రజా జ్యోతి

మండల పరిధిలో కొన్ని కాలువల్లో పిచ్చి మొక్కలతో నిండి, సాగునీటి ప్రవాహానికి అడ్డంకిగా ఏర్పడుతున్నాయి, ఏ సాగునీటి కాలువ చూసిన పిచ్చి మొక్కలు మట్టి ఇసుకతో పూడికతో నిండిపోయి నీళ్లు ముందుకు వెళ్లలేని విధంగా తయారయ్యాయి,పంట కాలువలు మట్టితో పేరుకుపోయి పిచ్చి మొక్కలతో నిండుకొని ఉన్నాయి, అక్కడక్కడ కాలువల్లో సీసాలు , ప్లాస్టిక్ వస్తువులు చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి, గాజు సీసాలు చెత్తాచెదారం ప్లాస్టిక్ వస్తువులతో, నీటితోపాటు పంటకు చేరితే,రైతులకు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉంది,పంటలకు నీళ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టడం లేదని దీంతో సాగునీరు పంట పొలాలకు ఎలా చేరుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది, నీటి పారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో కాలువలు ఇలా చెత్తాచెదారంతో పిచ్చి మొక్కలతో,నిండుకొని ఉంటే నీళ్లు ఇస్తే ఎలా పోతాయి అని ఆలోచన చేస్తే బాగుంటుందని, రైతులు అభిప్రాయపడుతున్నారు,

2 లో..

# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే..

కరీంనగర్ బ్యూరో, మార్చి 14 (ప్రజాజ్యోతి )



2 లో..

# కొండగట్టుకు చేరిన బండి సంజయ్

## ‘అంజన్న ఆశీర్వాద యాత్ర’ ముగింపు

- 40 కిలోమీటర్ల బండి పాదయాత్ర
- మహాశక్తి ఆలయం వద్ద ప్రారంభం
- విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాద యాత్ర
- బూట్లు లేకుండా సాక్సులతో బండి సంజయ్ నడక



కరీంనగర్ బ్యూరో,మార్చి 14( ప్రజాజ్యోతి )

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేపట్టిన “అంజన్న ఆశీర్వాద యాత్ర” శనివారం దిగ్విజయంగా ముగిసింది. కరీంనగర్ నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు సుమారు 40 కిలోమీటర్ల మేర పాదయాత్రను 11 గంటల్లో పూర్తి చేసి ఆలయానికి చేరుకున్నారు.

ముున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టుకు కాలినడకన వెళ్లి మొక్కులు చెల్లిస్తానని ఇచ్చిన మాటను బండి సంజయ్ నిలబెట్టుకున్నారు. సుమారు 40 డిగ్రీల మండుటెండను లెక్కచేయకుండా మధ్యలో చిన్న అవాంతరాలు ఎదురైనా పాదయాత్రను కొనసాగించి ఆలయ సన్నిధికి చేరుకున్నారు.

2 లో..





తెలంగాణ సింహాచలం.. తెలంగాణలో ఏకైక దేవాలయం

# తాటిపల్లి అప్పన్న స్వామి క్షేత్ర..

ఉగాది పర్వదినాన ఘనంగా జాతర..



జగిత్యాలప్రతినిధి, మార్చి13 ,(ప్రజాజ్యోతి):

ప్రకృతి ఒడిలో, పచ్చని చెట్ల మధ్య, ఆధ్యాత్మిక పరిమళ తాటిపల్లి అప్పన్న స్వామి ఆలయం. జగిత్యాల జిల్లా కే కిలోమీటర్ల దూరంలో, తాటిపల్లి గ్రామ శివారులోని ఎత్తైన గుట్టపై కొలువుదీరిన ఈ క్షేత్రం “తెలంగాణ సింహాచలం”గా భక్తుల నీరాజనాలు అందుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో వెలసిన సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామిని భక్తులు ఎంతో భక్తితో ‘అప్పన్న’ అని పిలుచుకుంటారు. అదే రీతిలో, తెలంగాణలో అప్పన్న స్వామి పేరుతో ప్రాచుర్యం పొందిన ఏకైక దివ్యక్షేత్రం ఇదే కావడం విశేషం. సింహాచలం వరాహ నరసింహస్వామి దేవాలయం తూర్పు చాళుక్యులు, గాంగుల పరిపాలించిన ప్రాంతంలో ఉండగా, తాటి పెల్లి అప్పన్న స్వామి వేములవాడ చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు పరిపాలించిన ప్రాంతంలో ఉన్నట్లు చరిత్రాకారుల అభిప్రాయం. ఈ దేవాలయం వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర ఆలయానికి సమకాలిన దేవాలయంగా విగ్రహాలను పరిశీలిస్తే తెలుస్తుంది..

2 లో..





# ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు

**కరీంనగర్ బ్యూరో, మార్చి 14 (ప్రజాజ్యోతి )**
ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు జరిగేలా అన్ని చర్యలు చేపట్టినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. శనివారం మొదటిరోజు కరీంనగర్లో ఓల్డ్ హై స్కూల్, ధన్గర్ వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు మరుగుదొడ్లు తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సాయి కృష్ణ థియేటర్ సమీపంలో ఎస్సార్ డిజె స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.

# కాలువలు ఇలా, పంటకు నీరు అందేదెలా ?

**ఎండపల్లి,మార్చి14,ప్రజా జ్యోతి**
మండల పరిధిలో కొన్ని కాలువల్లో పిచ్చి మొక్కలతో నిండి, సాగునీటి ప్రవాహానికి అడ్డంకిగా ఏర్పడుతున్నాయి, ఏ సాగునీటి కాలువ చూసిన పిచ్చి మొక్కలు మట్టి ఇసుకతో పూడికతో నిండిపోయి నీళ్లు ముందుకు వెళ్లలేని విధంగా తయారయ్యాయి,పంట కాలువలు మట్టితో పేరుకుపోయి పిచ్చి మొక్కలతో నిండుకొని ఉన్నాయి, అక్కడక్కడ కాలువల్లో సీసాలు , ప్లాస్టిక్ వస్తువులు చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి, గాజు సీసాలు చెత్తాచెదారం ప్లాస్టిక్ వస్తువులతో, నీటితోపాటు పంటకు చేరితే,రైతులకు కూడా నష్టం వాటిల్లే అవకాశం ఉంది,పంటలకు నీళ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టడం లేదని దీంతో సాగునీరు పంట పొలాలకు ఎలా చేరుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది, నీటి పారుదల శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో కాలువలు ఇలా చెత్తాచెదారంతో పిచ్చి మొక్కలతో,నిండుకొని ఉంటే నీళ్లు ఇస్తే ఎలా పోతాయి అని ఆలోచన చేస్తే బాగుంటుందని, ా ం _ త ్ ు ల ు అభిప్రాయపడుతున్నారు,పొట్ట దశలో పంట చేతికొచ్చి సమయానికి పంట సాగుకు ఎలాంటి అడ్డంకి లేకుండా,సరిపడా నీరు వస్తుందా రాదా అని అనుమానంతో రైతులు ఉన్నారు, గత ప్రభుత్వం లో మరమ్మతులు చేపట్టిన,ప్రస్తుతం అవి పూడిక పిచ్చి మొక్కలతో నిండిపోయి, పంటలకు, నీరు సక్రమంగా వచ్చే పరిస్థితి లేదు, ఇప్పటికైనా ప్రభుత్వం నీటి పారుదల శాఖ అధికారులు స్పందించి ,కావున పొట్ట దశలో పంట చేతికి వచ్చే సమయంలోపు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను పిచ్చి మొక్కలను తొలగించి సాగుకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు,



సక్రమంగా రైతులకు సాగునీరందేలా చర్యలు చేపడుతం
అజయ్ కుమార్ ,ఏఈఈ

పై అధికారుల ఆదేశాల మేరకు కాలువల్లో పేరుకుపోయిన పూడిక ,చెత్త చెదారాన్ని తొలగించే ప్రయత్నం చేస్తాం, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సక్రమంగా సాగుకు నీరు అందేలా చర్యలు చేపడతాం,

# కొండగట్టుకు చేరిన బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో,మార్చి 14( ప్రజాజ్యోతి )**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేపట్టిన “అంజన్న ఆశీర్వాద యాత్ర” శనివారం దిగ్విజయంగా ముగిసింది. కరీంనగర్ నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు సుమారు 40 కిలోమీటర్ల మేర పాదయాత్రను 11 గంటల్లో పూర్తి చేసి ఆలయానికి చేరుకున్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టుకు కాలినడకన వెళ్లి మొక్కులు చెల్లిస్తానని ఇచ్చిన మాటను బండి సంజయ్ నిలబెట్టుకున్నారు. సుమారు 40 డిగ్రీల మండుటెండను లెక్కచేయకుండా మధ్యలో చిన్న అవాంతరాలు ఎదురైనా పాదయాత్రను కొనసాగించి ఆలయ సన్నిధికి చేరుకున్నారు.

యాత్రలో బీజేపీకి చెందిన సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఉప సర్పంచులు, డిప్యూటీ మేయర్, మేయర్తో పాటు వేలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న అనంతరం బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

మహాశక్తి ఆలయం వద్ద ప్రారంభం

శుక్రవారం రాత్రి ఢిల్లీ నుండి కరీంనగర్కు చేరుకున్న బండి సంజయ్ శనివారం ఉదయం 7 గంటలకు మహాశక్తి ఆలయం వద్ద పూజలు నిర్వహించి పాదయాత్రను ప్రారంభించారు. అక్కడి నుండి 108 మంది బీజేపీ సర్పంచులు, సుమారు 450 మంది వార్డు సభ్యులు, 54 మంది కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, వేలాది మంది కార్యకర్తలతో కలిసి కాలినడకన బయలుదేరారు.

బూట్లు లేకుండా సాక్సులతోనే పాదయాత్ర

ఆధ్యాత్మిక యాత్రగా చేపట్టినందున బండి సంజయ్ పాదయాత్రలో బూట్లు ధరించలేదు. కేవలం సాక్సులతోనే మండుటెండలో తారు రోడ్డుపై దాదాపు 40 కిలోమీటర్ల మేర నడవడం యాత్రలో పాల్గొన్న వారిని ఆశ్చర్యానికి గురిచేసింది.

విద్యార్థులకు ఇబ్బంది లేకుండా యాత్ర

అదే రోజు పదో తరగతి పరీక్షలు ప్రారంభం కావడంతో ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా పోలీసులు, పాదయాత్ర నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. హైవేపై ఒకవైపు మాత్రమే క్రమశిక్షణతో పాదయాత్ర కొనసాగించడంతో విద్యార్థులు, వాహనదారులకు ఇబ్బంది కలగలేదు.

కోన్రావుపేటలో తేనెటీగల కలకలం

రామడుగు మండలం కోన్రావుపేట సమీపంలో డ్రోన్ చెట్టుపై ఉన్న తేనెతుట్టెను తాకడంతో తేనెటీగలు బయటకు వచ్చాయి. దీంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. తేనెటీగల దాడిలో ముగ్గురు కార్పొరేటర్లు సహా మరో ముగ్గురు కార్యకర్తలు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

ఈ సమయంలో బండి సంజయ్ రోడ్డు పక్కన కొద్దిసేపు విశ్రాంతి తీసుకోగా వైద్యులు రొటీన్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పాదయాత్రను తిరిగి ప్రారంభించారు.

గంగాధరలో భోజన విరామం

కోన్రావుపేట నుండి బయలుదేరిన యాత్ర కురిక్యాల మీదుగా మధ్యాహ్నం గంగాధర మండల కేంద్రానికి చేరుకుంది. అక్కడ స్థానిక ఫంక్షన్ హాల్లో కార్యకర్తలకు భోజన ఏర్పాట్లు చేశారు. బండి సంజయ్ కూడా అక్కడే ఒక కార్యకర్త ఇంట్లో భోజనం చేసి కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు.

సాయంత్రం తిరిగి పాదయాత్ర ప్రారంభించి వెంకటాయపల్లి, పూడూరు మీదుగా కొండగట్టుకు చేరుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.కరీంనగర్ నుండి కొండగట్టు వరకు దారి పొడవునా బీజేపీ శ్రేణులు ఫ్లెక్సీలు, మంగళహారతులు, పూల వర్షంతో బండి సంజయ్కు స్వాగతం పలికారు. బైంసా మున్సిపల్ చైర్మన్ తుమ్మల దత్తాత్రి

## తెలంగాణ సింహాచలం...

## తాటిపల్లి అప్పన్న స్వామి క్షేత్ర వైభవం..

**జగిత్యాలప్రతినిధి, మార్చి13 ,(ప్రజాజ్యోతి):** ప్రకృతి ఒడిలో, పచ్చని చెట్ల మధ్య, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే పుణ్యక్షేత్రం తాటిపల్లి అప్పన్న స్వామి ఆలయం. జగిత్యాల జిల్లా కేంద్రానికి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో, తాటిపల్లి గ్రామ శివారులోని ఎత్తైన గుట్టపై కొలువుదీరిన ఈ క్షేత్రం “తెలంగాణ సింహాచలం”గా భక్తుల నీరాజనాలు అందుకుంటోంది. ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నం జిల్లాలో వెలసిన సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామిని భక్తులు ఎంతో భక్తితో ‘అప్పన్న’ అని పిలుచుకుంటారు. అదే రీతిలో, తెలంగాణలో అప్పన్న స్వామి పేరుతో ప్రాచుర్యం పొందిన ఏకైక దివ్యక్షేత్రం ఇదే కావడం విశేషం. సింహాచలం వరాహ నరసింహస్వామి దేవాలయం తూర్పు చాళుక్యులు, గాంగుల పరిపాలించిన ప్రాంతంలో ఉండగా, తాటి పెల్లి అప్పన్న స్వామి వేములవాడ చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు పరిపాలించిన ప్రాంతంలో ఉన్నట్లు చరిత్రాకారుల అభిప్రాయం. ఈ దేవాలయం వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర ఆలయానికి సమకాలిన దేవాలయంగా విగ్రహాలను పరిశీలిస్తే తెలుస్తుంది..

చారిత్రక ప్రాశస్త్యం – ప్రాచీన విగ్రహాలు..

తాటి పెల్లి గ్రామంనకు దక్షిణమున కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఒక గుట్ట బోరుపై అద్భుతమైన చాళుక్యుల కళారీతులతో ఉన్న ప్రాచీన విగ్రహములు కలవు, గుడి మాత్రము లేదు ,చదునుగా ఉన్న చతురస్రాకారపు వేదికపై 9వ, 10 వ శతాబ్దమునకు చెందిన వైష్ణవ మరియు శైవ సాంప్రదాయపు విగ్రహాలు కలవు, ఇందులోని ప్రధాన విగ్రహం అయిన నరసింహస్వామిని “అప్పన్న స్వామి”గా పిలుస్తారు, స్థానికంగా ఈ గుట్టను” అప్పన్న స్వామి గుట్ట”గా పిలుస్తారు, ప్రధాన ఆరాధ్య దైవం “అప్పన్న స్వామి” .ఈ ఆలయం పురాతన చరిత్రకు సజీవ సాక్ష్యం. గుట్టపై ఉన్న ప్రాచీన విగ్రహాలు ఈ క్షేత్రం వందల ఏళ్ల నాటిదని చెబుతున్నాయి. కొండపై ఉన్న శిల్పకళ, రాతి విగ్రహాల నిర్మాణం చూస్తుంటే, పూర్వం ఇక్కడ గొప్ప ఆధ్యాత్మిక వైభవం విరాజిల్లినట్లు స్పష్టమవుతోంది. ఇలాంటి విగ్రహాలను పరిశీలిస్తే తాటి పెల్లి కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే హరిహరాధన కేంద్రంగా శోభిల్లిన గ్రామమునను తెలుపుటకు ఈ గుట్టే నిదర్శనం..

ఇచ్చటి ప్రధాన విగ్రహాలను పరిశీలిస్తే..

నరసింహస్వామి (అప్పన్న స్వామి );

తూర్పు ముఖము కలిగి ఉన్న స నరసింహస్వామి పోలికతో ఉన్న విగ్రహము చాళుక్య కళారీతులలో ఉండటం విశేషం, నాలుగు చేతులు కలిగి ఉండి పై కుడి చేతిలో శంఖము ,ఎడమ చేతిలో చక్రములు ,కింది కుడి చేయి వరద ముద్రలో, ఎడమ చేయి కాలుపై మోపి ఉన్నది ,స్వామివారి నోరు విశాలంగా తెరుచుకొని ఉండటం వల్ల కింది వెదవ పై దంతములుఅగుపడుచున్నవి,

నరసింహస్వామి విగ్రహం కుడి ప్రక్కన వైష్ణవ విగ్రహం కలదు,

ఇది కూడా నాలుగు చేతులు కలిగి పై చేతిలో శంఖ చక్రములు ,కింది ఎడమ చేతిలో గద, మరోకుడిచేతి అభయ ముద్ర లో ఉండి, ఇరువైపుల దేవరలు ఉన్నారు ,

గణపతి విగ్రహం కలదు,

గణపతి తల ఏనుగు తలలాగా పోలి ,ఎడమ చేతిలో దంతములు స్పష్టతలేని ఫలము ఉండగా ,తొండం కుడి చేతిలోనున్న మొదకం, కింది భాగంలో మూషికము ఉండగా, నాగసర్పములు ఉదర బంధంలో ఉండి, కాళ్లు చేతులకు కడియాలు చెక్కబడి ఉన్నవి, ఇలాంటి విగ్రహాలు వేములవాడ రాజరాజేశ్వర ఆలయం మరియు భీమేశ్వర ఆలయంలో దర్శనమిస్తాయి,

మరోవైపు భైరవుడు విగ్రహం కలదు..

భైరవుడు శైవ సాంప్రదాయ చతుర్భుజ నగ్న విగ్రహము ఉండి, పై ఎడమ చేతుల్లో డమరుకము, కుడి చేయిలో త్రిశూలం ,మరో కుడి చేతిలో ఖడ్గము, ఎడమ చేతిలో ఖండించిన శిరస్సు కలిగి, వెంట్రుకలు విరబోసుకొని ఉన్నారు, పరమ శివుడి మరో రూపం భైరవడు చెపుతారు.

9వ, 10 వ శతాబ్దానికి చెందిన ఈ విగ్రహాలు చూడముచ్చటగా ఉన్నది.

ప్రకృతి రమణీయత మధ్య ఆధ్యాత్మికం..

జగిత్యాల –నిజామాబాద్ జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న తాటి పెల్లి గ్రామం నుండి సుమారు 2 కిలోమీటర్ల దూరం లో కాలినడకన, కార్, మోటార్ వాహనాలపై ప్రయాణించి, తాటిపల్లి గుట్ట చేరుకోవచ్చు. అభివృద్ధి పరచడానికి అవకాశాలు మెండుగా ఉన్నది,

పట్టణ రణగొణ ధ్వనులకు దూరంగా, కొండపై వీచే చల్లని గాలి భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది.

భక్తుల విశ్వాసం...

నిత్య పూజలు, శనివారాలు మరియు పర్వదినాల్లో ఈ క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుంది. కోరిన కోర్కెలు తీర్చే “కోర్కెల దేవుడు”గా అప్పన్న స్వామిని భక్తులు నమ్ముతారు. ముఖ్యంగా సంతానం లేని వారు, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. పంట పొలాలను ప్రకృతి వైపరీత్యాలనుండి కాపాడుతారని తాటిపల్లి రైతుల ప్రగాఢ విశ్వాసం.

# డప్పులు పంపిణీ చేసిన ఆరెపల్లి ఫౌండేషన్

**సుల్తానాబాద్, మార్చి 14:( ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ పట్టణంలోని 6వ వార్డు సుభాష్ నగర్‌లో స్వర్గీయ ఆరెపల్లి జితేందర్ స్మారకార్థంగా ఆరెపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డప్పులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు, జితేందర్ కుమారులు ఆరెపల్లి రాహుల్ ఆరెపల్లి కిషోర్ కుమార్ డప్పులను పంపిణీ చేశారు.

స్వర్గీయ ఆరెపల్లి జితేందర్ సేవలను స్మరించుకుంటూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని వారు తెలిపారు. సమాజంలోని కళాకారులను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో న్యాతరి స్వామి, న్యాతరి ప్రభాకర్, ఆరెపల్లి సుహాన్ రాజ్, ఆరెపల్లి రాకేష్, చిలుముల లక్ష్మణ్, చిలుముల ప్రదీప్, ఆరెపల్లి కొమురెల్లి, ఎలుకపల్లి రాజమల్లు, కలకోట లక్ష్మణ్, న్యాతరి కన్నీ తదితరులు పాల్గొన్నారు.



# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చొప్పదండి, మార్చి 14 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని శాసనసభ్యులు మేడిపల్లి సత్యం శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను పొందాలని అన్నారు. ప్రస్తుతం కందులు క్వింటాలకు రు. 8,000 చొప్పున చొప్పదండి సహకార సంఘం ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ లో కొనుగోలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు చైర్మన్ కొత్తూరు మహేష్ ఉపాధ్యక్షులు మునిగాల రాజేందర్, చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, ఉపాధ్యక్షురాలు పెరుమాండ్ల మానస, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్రెడ్డి, కొట్టే సునీత, సుజిత్, కునమల్ల రాజశేఖర్, పిట్టల వెంకటేష్, సురేష్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి , మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి, మార్క్ఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్, సహకార సంఘ కార్యదర్శి తిరుపతిరెడ్డి, సిబ్బంది రమణారెడ్డి,శంబయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలి



**చొప్పదండి, మార్చి 14 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, మండల ఉన్నతాధికారుల సమీక్ష సమావేశానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల వారీగా మంజూరైన ఉపాధి హామీ సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాలను తొందరగా పూర్తి చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో కూడా మండలానికి అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మండలంలోని 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి/షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి, చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు, మండల కాంగ్రెస్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచిన ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు



**, సుల్తానాబాద్ మార్చి 14 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్‌లో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన బాలసాని రజిత--కరుణాకర్ దంపతుల కుమార్తె ప్రత్యూష వివాహానికి ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు అండగా నిలిచింది. ట్రస్టు ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఏగోలపు సదయ్య గౌడ్ పెళ్లి సందర్భంగా బియ్యం పెళ్లి కూతురు ప్రత్యూషకు పెళ్లి చీరను అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగా పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని నిరుపేద కుటుంబాలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. పేద కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం చేయడం తమ ట్రస్టు లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో గుడ్ల వెంకటేష్, బైరగోని ప్రభాకర్, వేముల అనీల్, సేపూరి రవీందర్, ఆనపురం సతీష్, ఆనపురం శ్రీనివాస్, సామల మల్లేశం, వేముల కిరణ్, ఆనపురం రమేష్, మంద శ్రీనివాస్, పోచంపల్లి సుజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు ఘన ఏర్పాట్లు



**ఇల్లందకుంట మార్చి 14(ప్రజాజ్యోతి)** ఇల్లందకుంటలోని ప్రసిద్ధ శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ విషయాన్ని దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తారని ఆయన పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు వెల్లడించారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఆలయ భవనానికి కొత్తగా రంగులు వేస్తున్నట్లు తెలిపారు. అలాగే దేవాలయ పరిసరాలను శుభ్రంగా ఉంచి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బ్రహ్మోత్సవాల రోజుల్లో ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించడంతో పాటు భక్తులకు తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.

ఈ నెల 25వ తేదీ నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 6వ తేదీన జరిగే ఏకాంత సేవతో ముగియనున్నట్లు చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగే వివిధ ధార్మిక కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో సుధాకర్, ధర్మకర్తలు పరమేష్, కిరణ్, రామ్‌రెడ్డి, నారాయణరెడ్డి, ఆలయ అధికారులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు 11వ ప్యాకేజీ కాల్వ పనులకి నిధులు మంజూరు



**తంగళ్ళపల్లి మార్చి 14(ప్రజా జ్యోతి)** తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల ఎక్స్ రోడ్ వద్ద మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణకు మండల కాంగ్రెస్ నాయకులు,రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 11వ ప్యాకేజీ పరిధిలోని ఎల్ఎం-4,ఎల్ఎం-6 కాల్వల పెండింగ్ పనులకు రూ. 3.19 కోట్ల నిధులు మంజూరు కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో రైతుల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె.టోనీ ఆధ్వర్యంలో నాయకులు,రైతులు కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు నాగేశ్వర్ రావు, శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు 11వ ప్యాకేజీ పరిధిలోని ఎల్ఎం-4, ఎల్ఎం-6 కాల్వల పెండింగ్ పనులకు రూ. 3.19 కోట్ల నిధులు మంజూరు కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో రైతుల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన కాల్వ పనులు ఇప్పుడు ప్రారంభం కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ మండల నాయకులు మరియు ఏఎంసీ డైరెక్టర్లు,సర్పంచులు,రైతులు పాల్గొన్నారు.

## వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్నజడ్చర్ల ఎమ్మెల్యే, అనిరుద్ రెడ్డి.



**వేములవాడ,మార్చ్,14:ప్రజాజ్యోతి.** వేములవాడలోని,శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం, అనుబంధ , ఆలయంమైన, శ్రీ భీమేశ్వర స్వామి, ఆలయాన్ని,జడ్చర్ల,శాసనసభ్యులఅనిరుద్రెడ్డి,దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే ఆలయఅర్చకులు,స్వస్తివచనాలతో,ఘనంగాస్వాగతించారు. అనంతరంఆయనస్వామివారికి,కోడెమొక్కులు,చెల్లించి,ప్రత్యేకపూజలు,నిర్వహించారు. ఈసందర్భంగాస్వామివారిమండపంలోఆలయ,అర్చకులు,వేదపండితులుఎమ్మెల్యేకుఆశీర్వచనంఅందజేశారు. ఆలయ,ఈ.వో,శ్రీమతి.రమాదేవి,ఎమ్మెల్యేకుస్వామివారిలడ్డూప్రసాదం,అందించారు. ఈకార్యక్రమంలో,ఆలయ,అర్చకులు,వేదపండితులు,ఆలయఉద్యోగులుపాల్గొన్నారు.

## రైతులతో ముచ్చటించిన ప్రభుత్వ విప్/సకాలంలో నిరందించారని రైతుల సంతోషం

**వేములవాడ,మార్చ్,14:ప్రజాజ్యోతి.** సకాలంలో ఎల్లంపల్లి నీరు అందించి తమ పంటపొలాలను అందుకున్నందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో ముచ్చటించారు.ఎల్లంపల్లి నీరు రుద్రంగి కి

చేరిన సందర్భంగా శ్రీ గండి వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి గోదావరి జలాలకు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా నాగరం చెరువు ను కాలువను బైక్ పై తిరుగుతూ ప్రభుత్వ విప్ పరిశీలించారు. కాలువ దగ్గర ఉన్నా రైతులతో ముచ్చటించారు.ఈ సందర్భంగా రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సకాలంలో నిరందించారని కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... ఫిబ్రవరి నెలలోనే ఎల్లంపల్లి నీళ్లు ఇవ్వడానికి ఎంతగానో కృషి చేశామని పంప్ హౌజ్ మరమ్మతుల వల్ల సాంకేతిక లోపం వల్ల నీళు రావడం ఆలస్యం అయిందని అన్నారు.జర్మనీ నుండి పరికరాలు తెప్పించి మరమ్మతులు చేసి నీళ్లను తీసుకువరవడం జరిగిందని అన్నారు. అధికారుల కృషి కూడా ఎంతగానో ఉన్నదని అన్నారు.వైఎస్సార్ హయాంలోనే ఎత్తిపోతల పథకం ద్వారా రుద్రంగి కి గోదావరి నీళ్లు తేవలన్న దృఢ నిచ్చాయంతో పని చేసానని అన్నారు.

తను ఎంపిపిగా ఉన్నప్పుడే నాగరం చెరువు పనులు అభివృద్ధి చేసానని గుర్తు చేశారు.

రైతుల కోసం నిరంతరం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.ఆనాడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ రైతులకు వ్యవసాయానికి మేలు చేసే పథకాలు ప్రాజెక్టులు చేపట్టడాని మళ్ళీ ఇప్పుడు ప్రస్తుత



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు చూపుతో రైతులకు వ్యవసాయానికి ఉపయోగ పడే సంక్షేమ పథకాలు

ప్రాజెక్టులు ప్రవేశపెడుతూ రైతులకు అండగా నిలుస్తున్నామని అన్నారు.రైతులు అధైర్య పడవద్దని వ్యవసాయానికి సరిపడా నీరు అందిస్తామని పంప్ హౌజ్ ద్వారా మంగళవారం వరకు రుద్రంగి కి నీళ్లు అందిస్తామని అన్నారు..

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



**కొనరావుపేట, మార్చి.14(ప్రజాజ్యోతి)** కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో టీకాల కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మూడు నెలలు పైబడిన లేగ దూడలు మరియు ఆవులు ఎడ్లు బర్రెలకు ప్రత్యేకంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ టీకాలు వేయడం ఎంతో అవసరం అని మండల పశు వైద్యాధికారి సాహితీ తెలిపారు. గ్రామంలోని పశుపాలకులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు ఇందులో సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ,ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, పశు వైద్య సిబ్బంది కనకలక్ష్మి, శేఖర్, తిరుపతిరెడ్డి, గోపాలమిత్రులు దినేష్, శ్రీకాంత్, ఉన్నారు.

## భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన

**సుల్తానాబాద్ మార్చ్ 14 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని 8వ వార్డు అశోక్ నగర్‌లో భూలక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన కార్యక్రమం శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొని దేవతల ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బొడ్రాయి దేవతల ప్రతిష్టాపన వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందించడంతో పాటు సాంప్రదాయ



విలువలను కాపాడుతాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాల్లో శాంతి సౌభ్రాతృత్వాలను నెలకొల్పేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు.భూలక్ష్మి, మహాలక్ష్మి దేవతల కృపతో ప్రజలు సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో ఉండాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, శ్రీగిరి శ్రీనివాస్, 8వ వార్డు కౌన్సిలర్ చింతల రాజు, గంగపుత్ర సంఘ సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**చొప్పదండి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ప్రాణ స్నేహితులు చిలుక ప్రదీప్, తాటికొండ సన్నీ ఇటీవల చాకుంట అడ్డ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తలా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని, వారి కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20 లక్షలతో నిర్మించారు నిరుపయోగంగా వదిలేశారు

**ఇల్లంతకుంట మార్చ్ 14(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామంలో గత రెండు సంవత్సరాల క్రితం 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం రెండు సంవత్సరాలుగా ప్రారంభించకుండా నిర్లక్ష్యంగా వదిలేయడం జరిగిందని ఇప్పటికయినా స్థానిక శాసనసభ్యులు మానకొండూర్ ఎం ఎల్ ఏ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒకసారి పల్లెదవకణను సందర్శించి వెంటనే ప్రారంభించి గ్రామ ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని గ్రామ మాజీ సర్పంచ్ కె వి ఎన్ రెడ్డి గ్రామ ప్రజలు కోరుతున్నారు మరి ఇప్పటికయినా గ్రామ ప్రజల కోరిక ఏం ఎల్ ఏ తీరుస్తాడా వేచిచూడాలి



## మున్సిపల్ కార్యాలయంలో వైద్య శిబిరం



**చొప్పదండి, మార్చి 14 (ప్రజాజ్యోతి):** "ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక " కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం కమిషనర్ టి. మనోహర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ దవాఖాన వైద్యులు డాక్టర్ సురేందర్, హెల్త్ సూపర్వైజర్ జి.శ్రీదేవి మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్ కుమార్, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ ఏ.అంజయ్య, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ ఎస్. శివాణి, ఏఎన్ఎంలు జి. సమత, సిహెచ్. లక్ష్మి ,ల్యాబ్ టెక్నీషియన్ జి. గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఔషధ మొక్కలు నాటిన ఉపాధ్యాయులు విద్యార్థులు

**గంభీరావుపేట మార్చి 14 (ప్రజా జ్యోతి) :** గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న ప్రజాప్రాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం రోజున కాలేజీ యొక్క బొటానికల్ గార్డెన్లో ఔషధ గుణాలు మరియు స్థానికంగా పెరిగే మొక్కలను కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు,విద్యార్థులు పాల్గొని ఉత్సాహంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఔషద గుణాలు గల మొక్కలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని విద్యార్థులు వాటిని పెంచడంలో అభిరుచి ఏర్పరచుకొని ఆరోగ్యకర వాతావరణాన్ని సమాజంలో సృష్టించే విధంగా ఉండాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ పిఓ ధర్మపురి, ఐక్యూ ఎసి కోఆర్డినేటర్ వై ఆంజనేయులు, కోఆర్డినేటర్ వాణి, శ్రావణ్, ఆది విష్ణు,బిక్షమయ్య,శ్రీనివాస్ మనోహర్,



సుచరణ్, తో పటు విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# మార్క్స్ రచనలు ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి

### సిపిఐ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి.

**కరీంనగర్ టౌన్, మార్చి 14( ప్రజాజ్యోతి )** ధనిక, పేద అనే తేడా లేని దోపిడి రహిత సమాజం కోసం తన జీవితమంతా పరితపించిన వ్యక్తి కారల్ మార్క్స్,ప్రపంచ వ్యాపితంగా శ్రమ దోపిడీకి గురవుతున్న కార్మిక వర్గానికి దిక్సూచిలాగా ఆయన రచించినలు ఉన్నాయని సిపిఐ సీనియర్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి కొనియాడారు. శనివారం సిపిఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్ వద్ద కారల్ మార్క్స్ 143వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకట రెడ్డి మాట్లాడుతూ తన జీవితం మొత్తం ప్రజల సంతోషానికి అంకితం చేసిన గొప్ప దార్శనికుడు కారల్ మార్క్స్ అని గుర్తు




చేశారు.సమాజ పోకడలను అధ్యయనం చేసి 1847లోనే కమ్యూనిస్టు ప్రణాళికను రాసి కార్మిక వర్గానికి వెలుగు బాటలు వేసాడని అన్నారు. సమాజంలోని సంపద ఫలాలు సమానంగా అందరికీ దక్కాలని, శ్రమ దోపిడి లేని, వర్గ రహిత సమాజం కోసం కృషి చేశాడని అన్నారు. ప్రపంచ మానవాళి చరిత్రను మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అన్నారు. ప్రపంచంలో నేటికి మార్క్స్ సిద్ధాంతాన్ని విమర్శించలేరని,విమర్శించడమంటే సూర్యునిపై ఉమ్మినట్లుగా ఉంటుందని అన్నారు. మార్క్సిజం అజేయమైందని, ప్రతి ఒక్కరు ఆచరించి సమసమాజ స్థాపన కోసం ప్రజలంతా ఒక్కటి కావాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,అందె స్వామి, నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, చిగురు మామిడి,తిమ్మాపూర్, శంకర పట్నం, మానకొండూర్,మండలాలకు కార్యదర్శులు నాగెల్లి లక్ష్మారెడ్డి,బోయిని తిరుపతి,పిట్టల సమ్మయ్య,బండ రాజిరెడ్డి,జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు గూడెం లక్ష్మి, టేకుమల్ల సమ్మయ్య,న్యాలపట్ల రాజు, కటిక రెడ్డి బుచన్న,బీర్ల పద్మ, కొట్టే అంజలి,నాయకులు కూన రవి,బాకం ఆంజనేయులు,నగునూరి రమేష్,భారతి, ఆవునూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కచ్చు బక్కన్న కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



**చొప్పదండి మార్చి 14 ( ప్రజా జ్యోతి):** పదమూడో వార్డు లో ఇటీవల గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన సినియర్ కాంగ్రెస్ నాయకులు ఓగ్గు పూజారి కచ్చు బక్కన్న కుటుంబాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరమర్శించారు.శనివారం సాయంత్రం వారి ఇంటికివేళ్ళి బార్య, కుమారుడిని పరమార్శించి ధైర్యం కల్పించారు.ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.ఆయన చిత్రపటానికి నివాళులు ఆర్పించారు. ఎమ్మెల్యే వెంట వార్డు ఇంచార్జి సింహాచలం ప్రభాకర్, మండలపార్టీ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, 11వ వార్డు కౌన్సిలర్ పిట్టల వేంకటేషం, పదవ వార్డ్ కౌన్సిలర్ సుజిత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా ముస్లింలకు బట్టల పంపిణీ,




**శంకరపట్నం మార్చి 14 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ కానుక దుస్తుల పంపిణీ ఈ కార్యక్రమాని శనివారం కేశపట్నం గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి తహశీల్దార్ సురేఖ మేడం మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్ నేరెళ్ల సంతోష్ గాజుల మహేష్ గౌడ్ చేతుల మీదుగా ఈరోజు కేశపట్నంలోని మొలంగూర్ అంబాల్ పూర్ తాడికల్ ఇప్పలపల్లి చింతగుట్ట కొత్తగట్టు మెట్పల్లి గద్దపాక ఎడపల్లి ముత్తారం గ్రామాల్లో ముస్లింల సోదరులకు రంజాన్ తోఫా, దుస్తులు పంపిణీ చేశారు

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర మార్చ్ 14:(ప్రజా జ్యోతి)** మహిళలు అన్ని రంగాల్లో రాణించి రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదగాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామ స్వశక్తి సంఘం మహిళలు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగాధర ప్రజా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో అదనపు స్వశక్తి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. తాము కోరగానే స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు మహిళల కృతజ్ఞతలు తెలిపారు.



## ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ప్రారంభించినది సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్

**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 14**



రామగుండం పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కేంద్రంలోని టి టి ఎస్ అంతర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ క్యాంప్ టి టి ఎస్ అంతర్గాం గ్రామ సర్పంచ్ ఆంగోతి రవికుమార్ నాయక్ ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ రవికుమార్ మాట్లాడుతూ ప్రజాసేవ అంకితం అంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నేడు మెడికల్ క్యాంపు నిర్వహించి నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ రకాలైనటువంటి వైద్య సేవలను వైద్య సిబ్బంది బృందంతో ప్రారంభించడం జరిగిందన నాడు నేడు నేను ప్రజాసేవలో ఉన్నంతవరకు ప్రజల కోసం వైద్య విద్య ఆరోగ్య పేద ధనిక కులమత విభేద లేకుండా ప్రజలకు అందించడమే నా లక్ష్యం అంటూ ముందుకు వస్తున్న యువకుడు విద్యావేత్త ప్రజా ఆదరణతో ముందుకు వచ్చి ఒక గ్రామ సేవా చేయడానికి ప్రజల చేత ఓటుతో ఎన్నుకోబడినటువంటి నేను గ్రామంలో ఉన్నటువంటి యువకులు కార్మిక కర్షకులకు ఇలాంటి పనినైనా రాత్రి పగలు అనే తేడా లేకుండా కులవిభేదా లేకుండా తప్పకుండా పనిచేసే గ్రామ అభివృద్ధి ఏమంటూ జిల్లాలోని మొట్టమొదటి గ్రామంగా తీర్చిదిద్దుతానని యువకుడు విద్యావేత్త గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్ డాక్టర్స్ .స్టాప్ నర్సులు. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పిల్లలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు టి టి ఎస్ అంతర్గాం అంగోతు రవి నాయక్

**రామగుండం ప్రజాజ్యోతి మార్చి 14**

రామగుండం అంతర్గాం మండలం .ఎమ్మెల్యే శ్రీ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ – శ్రీమతి మనాలి ఠాకూర్ .వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఈరోజు టీటీఎస్ అంతర్గాం సర్పంచి రవి నాయక్ .జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల 10వ క్లాస్ ఎగ్జామ్ రాయడానికి వచ్చిన స్టూడెంట్స్ కి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేయడం ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రధాన ఉపాధ్యాయులు. టీచర్స్ పాల్గొన్నారు



## తిమ్మాపూర్ రైతులకు ఊరట...




**ఎల్లారెడ్డిపేట మార్చి 14 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ మైసమ్మ చెరువు నుండి సింగ సముద్రం వైపుకు వెళ్తే కెనాల్ నీటిని తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ అందే సుభాష్ శనివారం రోజు నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు అదేవిధంగా రైతులు పాల్గొన్నారు. రైతులు ఈ సందర్భంగా భూగర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో ఈ నీరు ఎంతగానో ఉపయోగపడతాయని హర్షం వ్యక్తం చేశారు

## హైబ్రిడ్ కూరగాయల విత్తనాల పంపిణీ



**ధర్మారం,మార్చి14(ప్రజా జ్యోతి న్యూస్):**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని బొమ్మారెడ్డిపల్లి గ్రామములో ఎండాకాలం కూరగాయల సాగును దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి జిల్లా ఉద్యాన శాఖ అధికారులు ఐదు రకాల కూరగాయల విత్తనాలు అనగా 3 గ్రాముల టమాటా,5 గ్రాముల మిర్చి,15 గ్రాములబెండ,25 గ్రాముల పాలకూర,తోటకూర గింజలను20 మంది రైతులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దార రాజకుమార్,ఉద్యాన విస్తరణ అధికారి మహేష్, రైతులు మహిపాల్ రెడ్డి, తిరుమల్ రెడ్డి,మునిందర్,కొమ్ము కుమార్ పాల్గొన్నారు.

## నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్ పరిశీలన

## సర్పంచ్ మోతే కనకయ్య





**ధర్మారం,మార్చి14(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని ఖిలావనపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ మోతే కనుకయ్య శుక్రవారం నాడు గ్రామంలోని నర్సరీని, సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలించారు.నర్సరీలో ఉన్న మొక్కల పరిస్థితిని పరిశీలించి,పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కార్మికులకు సూచించారు.అదేవిధంగా,గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న పశువుల నీటి తొట్టిని శుభ్రపరచించి వినియోగంలోకి తీసుకువచ్చారు.తొట్టిని పూర్తిగా శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్‌తో కడిగి, తాజా నీటిని నింపించి పశువులు ఉపయోగించుకునేలా ఏర్పాటు చేశారు.గ్రామంలో పరిశుభ్రత మరియు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు.

# ధైర్యంగా ముందుకెళ్లండి..

### కాంగ్రెస్ పార్టీనిమరింత పటిష్టపరచండి..

### రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, మార్చి 14( ప్రజాజ్యోతి )** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు నేతృత్వంలో కార్పొరేటర్లు, కాంటెస్ట్ చేసిన అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు అందరూ ధైర్యంగా ముందుకెళ్లాలని రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనీ, రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి పని చేయాలని నాయకులకు సూచించారు. వెలిచాల రాజేందర్రావు నేతృత్వంలో కరీంనగర్ కాంగ్రెస్ కార్పొరేటర్లు, కాంటెస్ట్ చేసిన అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు ఇటీవల నూతనంగా రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని హైదరాబాదులో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు వేం నరేందర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టత.. వివిధ అంశాలు..ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికలపై రాజేందర్రావు చర్చించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రులతో పాటు తన సంపూర్ణ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. రాజేందర్ రావ్ ఆధ్వర్యంలో నాయకులంతా ముందుకు నడవాలని సూచించారు. రాజేందర్రావు నేతృత్వంలో



కార్పొరేషన్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని అభినందించారు. రాబోయే ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కష్టపడి పని చేయాలన్నారు. రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడాలన్నారు. కరీంనగర్లో అర్హులైన పేదలందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, కాంటెస్ట్ అభ్యర్థులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాల పై పోరాటమే జనసేన లక్ష్యం

**కరీంనగర్ టౌన్, మార్చి 14 (ప్రజాజ్యోతి )** తెలంగాణ ప్రజల గుండెల్లో నమ్మకాన్ని, యువతలో పోరాట స్ఫూర్తిని నింపి సమాజ మార్పుతో రాబోయే జమిలీ ఎన్నికల్లో సనాతన హైందవ ధర్మ రక్షణయే ఎజెండాగా ముందుకు సాగుతామని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో–ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిలుపునిచ్చారు. నగరంలోని వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ దేవాలయం దగ్గర జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీ 2014 సంవత్సరంలో మార్చ్ 14వ తేదీన పార్టీని పవన్ కళ్యాణ్ స్థాపించడం జరిగిందని, ఎన్ని అవమానాలు, ఇబ్బందులు, సమస్యలు ఎదురైనా మొక్కవోని దీక్షతో పార్టీని బలోపేతం చేస్తూ ముందుకు సాగుతూ నేడు జనసేన పార్టీ అంటే ప్రజల్లో ఒక నమ్మకం, విశ్వాసం పెరిగిందని, దానికి పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎంతో కష్టపడ్డారని బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ గారికి అత్యంత సన్నిహితులుగా, దేశం హితం కోసం, సనాతన హైందవ ధర్మ రక్షణ కోసం పార్టీ ఎజెండాగా తీసుకొని రాబోయే జమిలీ ఎన్నికలకు పార్టీని ప్రతి గడప గడపకు తీసుకెళ్లాలని పవన్ కళ్యాణ్ పిలుపునివ్వడం జరిగిందని, దానిలో భాగంగా పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 17వ తేదీ వరకు కొనసాగుతుందని, ఈ సభ్యత్వాన్ని పవన్ కళ్యాణ్ అభిమానులు, జాతీయవాదులు, హిందూత్వవాదులందరు పార్టీ సభ్యత్వాన్ని తీసుకొని జనసేన పార్టీకి అండగా ఉండాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పై పోరాటం చేస్తూ, అవినీతి అక్రమాల పై ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని పవన్ కళ్యాణ్ జన సైనికులకు సూచించారని పేర్కొన్నారు. కరీంనగర్ లో అభివృద్ధి



మాటున జరిగిన, జరుగుతున్న అనేక అవినీతి, అక్రమాలపై ప్రశ్నిస్తూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతామని బేతి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ ఆవిర్భావం దినోత్సవ కార్యక్రమంలో జనసేన నాయకులు కాసర్ల మధుకర్ రెడ్డి, వొద్నల రాజు, సాధు మధుసూదన్ రెడ్డి, వావిలాల రోహిత్ రెడ్డి, టీ. రవీందర్ రెడ్డి, బేతి సురేందర్, బేతి రాజశేఖర్ రెడ్డి, నలుమాచు శ్రీనివాస్ రెడ్డి, చందు, వావిలాల రామ్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీపాల్, ఉమ్మెంతుల మదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల బాకూర్ పల్లికి నిధుల వరద..

### .. గ్రామ ఉప సర్పంచ్ పడిగల రవీందర్




ఎల్లారెడ్డిపేట మార్చి 14( ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బాకూర్ పల్లికి వివిధ అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరైనట్టు గ్రామ ఉపసర్పంచి తెలియజేశారు. నూతనంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ కి 20 లక్షల నిధులను మరియు 8 లక్షల రూపాయల సైడ్ డ్రైన్ కు ఉపాధి హామీ పథకం ద్వారా మూడు లక్షల రూపాయలను సీసీ రోడ్డుకు నిధులు మంజూరైనట్టు తెలిపారు .ఈ సందర్భంగా మంజూరుకు సహకరించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాడి నరసయ్య ,సద్ది లక్ష్మారెడ్డికి గ్రామ సర్పంచ్ రవీందర్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేత

**రామడుగు, మార్చి 14(ప్రజా జ్యోతి)** రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామ బేడ బుడ జంగం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూత్ సంఘం తరఫున శనివారం పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ మంచి ఫలితాలతో కులానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం అధ్యక్షులు పురాణం రమేష్, ప్రధాన కార్యదర్శి విభూతి రమేష్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



**ధర్మారం,మార్చి14(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని రచ్చపల్లి గ్రామంలో పాడి పశువులకు గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పశువైద్య అధికారి డా. అజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులు తమ పాడి పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు.ఈ టీకాల కార్యక్రమం మార్చి 10వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పశువులను వ్యాధుల నుండి రక్షించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రచ్చపల్లి గ్రామ సర్పంచ్ సూర రజిత -- వెంకటేశం,ఉప సర్పంచ్ బైరి సురేష్,వార్డ్ సభ్యులు ఎనగంధుల చంద్రమౌగిలి, తాళ్ల రాజయ్య పాల్గొన్నారు.మండల పశువైద్య సిబ్బంది ఎం.డి. ఇబ్రహీం షరీఫ్,పి.రాజేందర్, జి.రామ్ కిరణ్,ఎం.డి. అహ్మద్ పాషా,గోపాలమిత్ర వెంకటేశం తదితరులు హాజరయ్యారు.

## లక్కారం కోదండ రామాలయంలో బ్రహ్మోత్సవాలు..



**ముత్తారం మార్చి,14 (ప్రజా జ్యోతి)** మండలంలోని లక్కారం గ్రామంలోని కోదండ రామాలయంలో అధిక సంఖ్యలో గ్రామ భక్తులు పాల్గొని ఘనంగా బ్రహ్మోత్సవశీ కార్యక్రమం నిర్వహించారు గ్రామ సర్పంచ్ అత్తే చంద్రమౌళి ఆధ్వర్యంలో తృతీయ వార్షికోత్సవం పురస్కరించుకొని రామాలయంలో బ్రహ్మోత్సవ కార్యక్రమంలో శాంతి కళ్యాణ హోమం, అర్చనలు భక్తి కీర్తనలతో నిర్వహించారు. పూజారి శ్రీనివాస చారి చేతుల మీదుగా పూజలు నిర్వహించారు. అనంతరం అన్న భోజన కార్యక్రమం నిర్వయించారు ఈ కార్యక్రమంలో ముత్తారం మాజీ సింగల్ చైర్మన్ గుజ్జుల రాజు రెడ్డి ఉప సర్పంచ్ రాజూకుమార్ మాదసి రమేష్ సారయ్య మధునయ్య రాజ బాబు రవి బుచ్చయ్య కొమురయ్యా ఆలయ కమిటీ మెంబర్లు గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వొడితల ప్రణవ్



**వీణవంక, మార్చి 14 ( ప్రజాజ్యోతి )** రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో ఉపవాసాలు పాటిస్తారని, మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం వీణవంక మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మైనార్టీల ఆర్థికాభివృద్ధి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇందిరమ్మ మైనారిటీ మహిళా శక్తి పథకం ద్వారా కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా సబ్సిడీపై ఎలక్ట్రిక్ బైకులు కూడా అందజేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మైనారిటీల సంక్షేమానికి ప్రభుత్వం తరపున మరిన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వీణవంక ఎస్సై తిరుపతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డ్ సభ్యులు, మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, మండల సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇల్లందకుంట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా పెరుమాండ్ల రంజిత్‌ను

ఇల్లందకుంట, మార్చి 14 (ప్రజాజ్యోతి):



ఇల్లందకుంట మండల ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా ఇల్లందకుంట గ్రామానికి చెందిన పెరుమాండ్ల రంజిత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని ఉప సర్పంచ్‌ల సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఈ ఎన్నికలు జరిగాయి. మండల వ్యాప్తంగా ఉప సర్పంచ్‌ల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ ఫోరం ముఖ్య పాత్ర పోషించనుందని సభ్యులు తెలిపారు.

ఈ సందర్భంగా ఫోరం గౌరవ అధ్యక్షుడిగా ఆరెళ్ల రమేష్‌ను ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా కోడూరి చంద్రయ్య, కాసం ఇంద్రారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శిగా చిట్ల వినీత శ్రీనివాస్, కార్యదర్శులుగా కొరట్లపెల్లి అక్షయ రాజు, వట్టేపెల్లి శరత్ చంద్రలను ఎన్నుకున్నారు. కోశాధికారిగా కనుకుల తిరుపతి రెడ్డి బాధ్యతలు చేపట్టగా, కార్యవర్గ సభ్యులుగా పెరుమాండ్ల మొండయ్య, కన్నూరి ప్రవీణ్, ఇంగిలే లక్ష్మణ్, గడ్డి మహేష్, మ్యాదద తిరుపతి రెడ్డి ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన పెరుమాండ్ల రంజిత్ మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ఉప సర్పంచ్‌లతో సమన్వయం చేసుకుంటూ వారి హక్కులు, బాధ్యతల పరిరక్షణ కోసం పని చేస్తానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఉప సర్పంచ్‌లందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మండలంలోని ఉప సర్పంచ్‌లు ఐక్యంగా పనిచేస్తే గ్రామాభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు ఉప సర్పంచ్‌లు కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## సాయి రూప ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్స్ పంపిణీ



**వేములవాడ,మార్చ్,14:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు విద్యాభ్యాసానికి అవసరమైన నోట్‌బుక్స్ మరియు పెన్స్ పంపిణీ కార్యక్రమాన్ని సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందించడం ద్వారా వారికి విద్యలో ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా పిల్లి బాబురావు మాట్లాడుతూ, ట్రస్ట్ స్థాపన నుంచే పేద మరియు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయం చేయడం తమ ముఖ్య లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ట్రస్ట్ కృషి చేస్తుందని చెప్పారు. సమాజంలో ఉన్న దాతలు ముందుకు వచ్చి సహకరిస్తే ఇంకా ఎక్కువ మంది పేద విద్యార్థులకు సహాయం చేయగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమానికి దాతలుగా దగ్గు మహేందర్ -- లత దంపతులు తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా సహకారం అందించగా,ట్రస్ట్ సభ్యులు వాసాల హరి ప్రసాద్ తన పుట్టినరోజు సందర్భంగా ట్రస్ట్ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. దాతల సహకారంతో అతి త్వరలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్ మరియు పెన్స్ పంపిణీ చేయనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ముఖ్య అతిథిగా, దూలం.సంపత్ గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో, బోడిగే.రాజు,నందగిరి.సత్యంగౌడ్,గోటే.నవీన్, వేముల. నతీష్ , తదితరులు పాల్గొననున్నారు.

## నిరుద్యోగ సమస్యకు స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలే పరిష్కారం

### ఫిల్మీ భవన్‌లో డాక్టర్ బి.ఎన్.రావు ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్య పై సదస్సు

### ప్రతి జిల్లా, ప్రతి మండలంలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నేతల సూచన




**కరీంనగర్ టౌన్ మార్చి 14 (ప్రజా జ్యోతి )** నిరుద్యోగ సమస్యకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, ముఖ్య పరిష్కారమని తెలంగాణ విఠల్ నేతలు పేర్కొన్నారు. శనివారం రోజున ఫిల్మీ భవన్‌లో డాక్టర్ బి.ఎన్.రావు నిర్వహించిన “నిరుద్యోగ సమస్య, పరిష్కార మార్గాలు” అంశంపై జరిగిన సదస్సులో పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ విఠల్ మాట్లాడుతూ, సహజ వనరులు, మానవ వనరులు సమృద్ధిగా ఉన్న తెలంగాణలో నిరుద్యోగం పెరగడం బాధాకరమని అన్నారు. ఉత్తమ విద్యా విధానం, సమర్థవంతమైన ఉద్యోగ విధానాల ద్వారా యువతకు అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.నిరుద్యోగుల జాతీయ సమితి రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ, ప్రతి జిల్లా, ప్రతి మండలంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసి వివిధ రంగాలలో ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇవ్వాలని సూచించారు. అలాగే యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించడం ద్వారా ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సూచించారు. డాక్టర్ బి.ఎన్.రావు మాట్లాడుతూ, విద్యతో ఏ లక్ష్యమైనా సాధ్యమని, నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగార్హులుగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, గ్రామ నేతలు సరస్వతి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




**వేములవాడ,మార్చ్,14:ప్రజాజ్యోతి.**
జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల మరియు వేములవాడ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రాజన్న ఆలయ అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించి,కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి మార్గదర్శకత్వంలో నడుస్తూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురవేసే దిశగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ పెంటల. మహేష్,వేములవాడ నియోజకవర్గ నాయకులు నేరెళ్ళ. నరేష్ గౌడ్,కొలగాని. చందు,పవన్, చింతపంటి. సాయికృష్ణ,ఎడెల్లి. హర్షక్,మెడిశెట్టి. రోహిత్,శ్రవణ్,సాయి కిరణ్,దుమాల. మనోజ్,షాదుల్ల,కామని. ప్రశాంత్,పవన్ కళ్యాణ్ అభిమానులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పారడైజ్ పవర్ కిడ్స్ గ్రాడ్యుయేషన్ వేడుకలు



**కరీంనగర్ టౌన్,మార్చి 14 (ప్రజాజ్యోతి )**
కరీంనగర్ కొత్తపల్లి ప్రాంతంలోని సెయింట్ జార్జ్ పాఠశాల వేదికగా పారడైజ్ పవర్ కిడ్స్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెయింట్ జార్జ్--సీబీఎస్ఈ మరియు పారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ పాతిమారెడ్డి హాజరయ్యారు. ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించేందుకు విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు వారిని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచి చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేసినట్లు ఇన్‌చార్జ్ సంధ్య తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పదవతరగతిపరీక్షలు,తనిఖీచేసినతహశీల్దార్.పుష్పలత, ఫ్లయింగ్ స్కాడ్

**వేములవాడ,మార్చి,14:ప్రజాజ్యోతి.**
రుద్రంగిమండలకేంద్రంలోని,జిల్లా పరిషత్,ఉన్నతపాఠశాల,పరీక్షకేంద్రంలో,శనివారంపదవతరగతి,వార్షిక,పరీక్షలు,అత్యంతకట్టుదిట్టమైన,ఏర్పాట్లమధ్యప్రశాంతంగాప్రారంభమయ్యాయి.ఈక్రమంలో స్థానిక తహసిల్దార్, పుష్పలత,పరీక్షాకేంద్రాన్నిసందర్శించి,పరీక్షల,నిర్వహణతీరునుపరిశీలించారు. ఈసందర్భంగాపుష్పలతవిద్యార్థులకు,సిబ్బందికిపలుసూచనలుచేశారు.అలాగే,కృష్ణహరి,ఆధ్వర్యంలో,ఫ్లయింగ్,స్కడ్,బృందంకేంద్రాన్నితనిఖీచేసింది.పరీక్షలుపారదర్శకంగాజరుగుతున్నాయని,ఎలాంటిమాల్‌ప్రాక్టీస్,కేసులునమోదుకాలేదనిఅధికారులు,సంతృప్తివ్యక్తంచేశారు.ఈపరీక్షాకేంద్రంలోమొత్తం19మంది,విద్యార్థులుపరీక్షరాయాల్సిఉండగా,198మంది,హాజరయ్యారని,ఒక,విద్యార్థి,గైర్హాజరైనట్లు,చీఫ్,సూపరింటెండెంట్,శ్రీధర్,రాజు,వెల్లడించారు.మండలవిద్యాధికారి,నల్లపురి.రామకృష్ణ,పరీక్షాకేంద్రంలోని,వసతులను,స్వయంగాపర్యవేక్షించారు.విద్యార్థులుఎటువంటిఒత్తిడికిలోనుకాకుండా,ప్రశాంతవాతావరణంలో,పరీక్షలురాసేలా,తాగునీరు,వెలుతురు,వంటిఅన్నిసౌకర్యాలుకల్పించినట్లు తెలిపారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాలకు నిధులు మంజూరు




**కొనరావుపేట, మార్చి. 14(ప్రజాజ్యోతి)**
కొనరావుపేట మండలం కొలనూరు మరియు పల్లిమక్త గ్రామపంచాయతీ భవనాలకు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నిధులు మంజూరైనట్లు కొలనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరబోయిని తిరుపతి యాదవ్, పల్లిమక్త గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభాకర్ తెలిపారు. నిధులు మంజూరు కి కృషిచేసిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కొలనూరు గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు పల్లిమక్త గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. నూతన గ్రామపంచాయతీ ఏర్పాటుతో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పేదల ఆత్మగౌరవం పెంపునకే ఇందిరమ్మ ఇళ్లు



**తిమ్మాపూర్ మార్చి 14( ప్రజాజ్యోతి )**
ప్రతి పేదవాడు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చెస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. శనివారం తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామంలో పార్నంది శ్రీలత-శ్రీనివాస్ దంపతులు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాకుండా వారిలో ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నామని ఆయన చెప్పారు. అర్హులైన వారందరికీ ఇళ్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఇళ్లు మంజూరైనప్పటికీ నిర్మాణాలు చేపట్టని వారిని గుర్తించి వారి స్థానంలో అర్హులైన ఇతరులను ఎంపిక చేస్తామని ఆయన చెప్పారు. ప్రగతిలో ఉన్న ఇంటి నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరుపుకోవాలన్నారు.
ఈ కార్యక్రమంలో పోరండ్ల గ్రామ సర్పంచు అసోది శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ పోరండ్ల గ్రామశాఖ అధ్యక్షుడు చింతల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ చింతల లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్,పోలు రాము, రమేశ్, జనార్దన్ రెడ్డి, బొజ్జ రవి, గడ్డం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేసి అర్హులకు అందజేయాలి

పిడి. జె .రాజేశ్వర్.



**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 14 (ప్రజా జ్యోతి)**
డబుల్ బెడ్ రూమ్ లో .మిగిలి ఉన్న పనులను పూర్తి చేసి .అర్హులకు అందజేయాలని .పిడి. జె .రాజేశ్వర్ .ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి .కి సూచించారు .కాల్వ శ్రీరాంపూర్ .మండల కేంద్రంలోని .పాండవుల గుట్ట సమీపంలో. నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ పనులను ఆయన పరిశీలించారు. డబుల్ బెడ్ రూంలో చుట్టూ ఉన్న చెత్త ను తొలగించాలని సూచించారు. డి ఈ పరమచారి. ఏఈ. దివ్య రెడ్డి .సెక్రటరీ సతీష్. నాయకులు. జనగామ అన్వేష్. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయ నిధి. చెక్కులను లబ్ధిదారులకు అందజేత.

**కాల్వ శ్రీరాంపూర్ మార్చి 14 (ప్రజా జ్యోతి)**
కార్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట్ గ్రామానికి చెందిన. తిప్పని లలిత 24 వేలు. బూర్కా అశోక్ 12 వే లు. బత్తిని రాజు 14 వేలు. సిరికొండ పోచా లుకు 26 వేల రూపాయల చెక్కులను. శనివారం రోజున సర్పంచ్ శైలజ.పోచాల సదానందం గౌడ్ లు. లబ్ధిదారులకు అందజేశారు. ఈ నిధులు మంజూరు చేసిన. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులూరి.మల్లేష్ సిరికొండ సురేష్. సిరికొండ సమ్మమ్మ .బొడ్డుపల్లి మల్లేష్ .పు లురి రాజు పులూరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**కోనరావుపేట, మార్చి. 14(ప్రజాజ్యోతి)**
కొనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు..
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతోచేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు



## పదవ తరగతి పరీక్షలు ప్రారంభం...

. **ఎల్లారెడ్డిపేట మార్చ్ 14 (ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం రోజు జెడ్ పి ఎస్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్ .రెండు సెంటర్లు ఏ వింగ్ బివింగు కేంద్రాలు ఉన్నాయి . మండల విద్యాధికారి కృష్ణ హరి తెలిపారు. మొదటి రోజు మండల తాసిల్దార్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.

# కొండగట్టుకు చేరిన బండి సంజయ్

## 'అంజన్న ఆశీర్వాద యాత్ర' ముగింపు

- 40 కిలోమీటర్ల బండి పాదయాత్ర
- మహాశక్తి ఆలయం వద్ద ప్రారంభం
- విద్యార్థులకు ఇబ్బంది లేకుండా పాద యాత్ర
- బూట్లు లేకుండా సాక్సులతో బండి సంజయ్ నడక



**కరీంనగర్ బ్యూరో,మార్చి 14( ప్రజాజ్యోతి )**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేపట్టిన "అంజన్న ఆశీర్వాద యాత్ర" శనివారం దిగ్విజయంగా ముగిసింది. కరీంనగర్ నుండి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు సుమారు 40 కిలోమీటర్ల మేర పాదయాత్రను 11 గంటల్లో పూర్తి చేసి ఆలయానికి చేరుకున్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే తన పార్లమెంట్ పరిధిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టుకు కాలినడకన వెళ్లి మొక్కులు చెల్లిస్తానని ఇచ్చిన మాటను బండి సంజయ్ నిలబెట్టుకున్నారు. సుమారు 40 డిగ్రీల మండుటెండను లెక్కచేయకుండా మధ్యలో చిన్న అవాంతరాలు ఎదురైనా పాదయాత్రను కొనసాగించి ఆలయ సన్నిధికి చేరుకున్నారు.





### తెలంగాణ సింహాచలం.. తెలంగాణలో ఏకైక దేవాలయం

# తాటిపల్లి అప్పన్న స్వామి క్షేత్ర..

## ఉగాది పర్వదినాన ఘనంగా జాతర..

**జగిత్యాలప్రతినిధి, మార్చి13 ,(ప్రజాజ్యోతి):**
ప్రకృతి ఒడిలో, పచ్చని చెట్ల మధ్య, ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లే పుణ్యక్షేత్రం తాటిపల్లి అప్పన్న స్వామి ఆలయం. జగిత్యాల జిల్లా కేంద్రానికి కేవలం 8 కిలోమీటర్ల దూరంలో తాటిపల్లి గ్రామ శివారులోని ఎత్తైన గుట్టపై కొలువుదీరిన ఈ క్షేత్రం "తెలంగాణ సింహాచలం"గా భక్తుల నీరాజనాలు అందుకుంటోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లాలో వెలసిన సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామిని భక్తులు ఎంతో భక్తితో 'అప్పన్న' అని పిలుచుకుంటారు. అదే రీతిలో, తెలంగాణలో అప్పన్న స్వామి పేరుతో ప్రాచుర్యం పొందిన ఏకైక దివ్యక్షేత్రం ఇదే కావడం విశేషం. సింహాచలం వరాహ నరసింహస్వామి దేవాలయం తూర్పు చాళుక్యులు, గాంగుల పరిపాలించిన ప్రాంతంలో ఉండగా, తాటి పెల్లి అప్పన్న స్వామి వేములవాడ చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు పరిపాలించిన ప్రాంతంలో ఉన్నట్లు చరిత్రాకారుల అభిప్రాయం. ఈ దేవాలయం వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి భీమేశ్వర ఆలయానికి సమకాలిన దేవాలయంగా విగ్రహాలను పరిశీలిస్తే తెలుస్తుంది..

### చారిత్రక ప్రాశస్త్యం – ప్రాచీన విగ్రహాలు..

తాటి పెల్లి గ్రామంనకు దక్షిణమున కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఒక గుట్ట బోరుపై అద్భుతమైన చాళుక్యుల కళారీతులతో ఉన్న ప్రాచీన విగ్రహములు కలవు, గుడి మాత్రము లేదు ,చదునుగా ఉన్న చతురస్రాకారపు వేదికపై 9వ, 10 వ శతాబ్దమునకు చెందిన వైష్ణవ మరియు శైవ సాంప్రదాయపు విగ్రహాలు కలవు, ఇందులోని ప్రధాన విగ్రహం అయిన నరసింహస్వామిని "అప్పన్న స్వామి"గా పిలుస్తారు, స్థానికంగా ఈ గుట్టను" అప్పన్న స్వామి గుట్ట"గా పిలుస్తారు, ప్రధాన ఆరాధ్య దైవం "అప్పన్న స్వామి" .ఈ ఆలయం పురాతన చరిత్రకు సజీవ సాక్ష్యం. గుట్టపై ఉన్న ప్రాచీన విగ్రహాలు ఈ క్షేత్రం వందల ఏళ్ల నాటిదని చెబుతున్నాయి. కొండపై ఉన్న శిల్పకళ, రాతి విగ్రహాల నిర్మాణం చూస్తుంటే, పూర్వం ఇక్కడ గొప్ప ఆధ్యాత్మిక వైభవం విరాజిల్లినట్లు స్పష్టమవుతోంది. ఇలాంటి విగ్రహాలను పరిశీలిస్తే తాటి పెల్లి కొన్ని వేల సంవత్సరాలకు పూర్వమే హరిహరాధన కేంద్రంగా శోభిల్లిన గ్రామమునను తెలుపుటకు ఈ గుట్టే నిదర్శనం..
ఇచ్చటి ప్రధాన విగ్రహలను పరిశీలిస్తే..

### నరసింహస్వామి (అప్పన్న స్వామి );

తూర్పు ముఖము కలిగి ఉన్న స నరసింహస్వామి పోలికతో ఉన్న విగ్రహము చాళుక్య కళారీతులలో ఉండటం విశేషం, నాలుగు చేతులు కలిగి ఉండి పై కుడి చేతిలో శంఖము ,ఎడమ చేతిలో చక్రములు ,కింది కుడి చేయి వరద ముద్రలో, ఎడమ చేయి కాలుపై మోపి ఉన్నది ,స్వామివారి నోరు విశాలంగా తెరుచుకొని ఉండటం వల్ల కింది వెదవ పై దంతములుఅగుపడుచున్నవి,
నరసింహస్వామి విగ్రహం కుడి ప్రక్కన వైష్ణవ విగ్రహం కలదు,
ఇది కూడా నాలుగు చేతులు కలిగి పై చేతిలో శంఖ చక్రములు ,కింది ఎడమ చేతిలో గద, మరోకుడిచేతి అభయ ముద్ర లో ఉండి, ఇరువైపుల దేవరలు ఉన్నారు ,

గణపతి విగ్రహం కలదు,

గణపతి తల ఏనుగు తలలాగా పోలి ,ఎడమ చేతిలో దంతములు స్పష్టతలేని ఫలము